


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శుక్రవారం 16 మే 2025 పేజీలు 8


## కుమ్మరికుంటను సర్వే చేయిస్తాం

- బఫర్ జోన్‌లో నిర్మాణాలు ఉంటే కూల్చేస్తాం
- మిల్లు వ్యర్థాలు రోడ్డుపై పారితే చర్యలు
- తాహసిల్దార్ ఇబ్రహీం





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల కేంద్రంలోని కల్వకుర్తి, నాగర్ కర్నూల్ ప్రధాన రహదారి గ్రీన్ పార్క్ వెంచర్ ఎదురుగా ఉన్న సర్వేనెంబర్ 755 లో గల కుమ్మరి కుంట ను సర్వే చేయిస్తామని గురువారం తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఇబ్రహీం మాట్లాడుతూ కుమ్మరి కుంటలో నిర్మాణాలు చేపట్టారని తమ దృష్టికి వచ్చిందని, కల్వకుర్తి ఇరిగేషన్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారికి కూడా సమాచారం ఇస్తున్నట్లు తహసిల్దార్ తెలిపారు, వారం రోజుల్లో ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి కుమ్మరి కుంటను పూర్తిస్థాయిలో హద్దులు గుర్తించి బౌండరీ ఏర్పాటు చేస్తామని తహసిల్దార్ ఇబ్రహీం పేర్కొన్నారు, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లో నిర్మాణాలు చేస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని తహసిల్దార్ ఇబ్రహీం హెచ్చరించారు, అదేవిధంగా మూగజీవాలకు ఇబ్బంది కలిగించే విధంగా మిల్లు వ్యర్థాలను రోడ్డుపై పారించరాదని చర్యలు తప్పవన్నారు, ఈ కుమ్మరి కుంట విస్తీర్ణం విషయంపై ఇరిగేషన్ శాఖ జేఈ పవన్ కుమార్ రెడ్డిని చేరవానిలో సూర్య ప్రతినిధి వివరణ అడగగా, కుమ్మరి కుంట ఎఫ్ టి ఎల్ మూడు ఎకరాల 31 గుంట, బఫర్ జోన్ 34 గుంటలు, మొత్తం కుమ్మరి కుంట విస్తీర్ణం నాలుగు ఎకరాల 25 గుంటలు ఉంటుందని ఇరిగేషన్ శాఖ జేఈ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు.



- ఎమ్మెల్యే గెలుపు కంటే ఈ రోజు సంతోషకరం
- తల్లిదండ్రుల గుండెల్లో సంతోషం నింపిన విద్యార్థులు
- కార్పోరేట్ స్థాయి ర్యాంకులు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు
- ఘనంగా నవరత్నాలు
- ముఖ్య అతిథిగా కలెక్టర్ విజయేందిర బోయి




## భావితరాలకు మీరే దిక్సూచి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** భావితరాలకు మీరు దిక్సూచి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ **FIRST** నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు **EAPCET** ఎంట్రెన్స్ టెస్ట్ కోసం **PIONEER** పేరుతో ఉచిత ప్రత్యేక కోచింగ్ అందించారు. ఉచితకోచింగ్ తీసుకుని, ఉత్తమ ర్యాంకులు సాధించిన 114 మంది విద్యార్థులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంవత్సర కాలం పాటు నేను కన్న కలలు ఫలించాయని, ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థలలో చదువుతున్న విద్యార్థులతో పోటీపడి మంచి ర్యాంకులు సాధించారని, ఇంతకుమించిన ఆనందం ఏమి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ఈ ర్యాంకులు సాధించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని ఆయన చెప్పారు. తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన సంతోషం కంటే కూడా ఈ రోజు 114 మంది విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించినందుకు తనకు కలిగిన సంతోషం ఎక్కువ అని ఆయన చెప్పారు. ఉచిత కోచింగ్ తీసుకుని ఈ రోజు ఉత్తమ ర్యాంకులు సాధించిన ఘనత విద్యార్థులతో పాటు అందరి సమిష్టికృషి అని ఆయన తెలిపారు. విద్యార్థులు సాధించిన ఈ ర్యాంకులుతో వారి తల్లిదండ్రుల గుండెల్లో సంతోషం నింపినారని, వారికి మరింత ప్రోత్సాహం ఇస్తే, ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్‌లో మంచి మార్పు మొదలైందని, ఈ మార్పు ఇలాగే కొనసాగించాలన్నారు. మన పాలమూరు యూనివర్సిటీ లో ప్రారంభం కానున్న నూతన ఇంజనీరింగ్

మిగతా 2లో




## అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలి

- ప్రజల అంచనాలకు అనుగుణంగా సమర్థవంతంగా పని చేయాలి
- భూ భారతి పైలెట్ మండలాలే రాష్ట్రానికి దిక్సూచి
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రజల అంచనాలకు అనుగుణంగా అధికారులు సమర్థవంతంగా పనిచేసి.. అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు సూచించారు. ఓ వైపు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మరోవైపు అవసరమైన పనులను కొనసాగించి బ్యాలెన్స్ చేస్తూ ముందుకు సాగడం ద్వారా ఏ ప్రాంతమైన, జిల్లా, రాష్ట్రమైన అభివృద్ధి సాధిస్తుందని ఆయన పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా పర్యటనకు తొలిసారిగా వచ్చిన సీ.ఎస్. ఇక్కడి కలెక్టరేట్‌లోని వీసీహాల్‌లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితో కలిసి జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. సమీక్షలో సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రం కొత్తగా ఏర్పడిన సమయంలో నెలకు 6 వేల కోట్ల ఖర్చు అయ్యేదని, ఇప్పుడా ఖర్చు 23 వేల కోట్లకు పెరిగిందని తెలిపారు. జిల్లాలు పెరిగాయని, ప్రజల అంచనాలు కూడా పెరిగాయని, అన్నింటిని బ్యాలెన్స్ చేయాలన్నారు. నారాయణ పేట జిల్లా చివర్లో వచ్చిందని, సీఎం జిల్లా కావడం కలిసి వస్తుందని, చేసింది బాగుందని, చేయాల్సింది చాలా ఉందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా అభివృద్ధి కంటికి కనబడాలి అన్నారు. 3.50 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రంలో 3.50 లక్షల మంది





మిగతా 2లో

## సుందరీమణుల పిల్లలమర్రి పర్యటనకు సర్వం సిద్ధం

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మే 10 నుండి 31 వరకు హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల నేపథ్యంలో మే 16న ప్రపంచ సుందరీమణులు మహబూబ్ నగర్ జిల్లాలోని చారిత్రాత్మక పిల్లల మర్రి పర్యటన క్షేత్రాన్ని సందర్శిస్తున్న నేపథ్యంలో గురువారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీడి. జానకి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావుతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. 22 దేశాల సుందరీమణులు శుక్రవారం సాయంత్రం 5 గంటలకు పిల్లల మర్రి పర్యాటక కేంద్రాన్ని చేరుకుంటున్న నేపథ్యంలో వారికి స్వాగతం పలకడం,

మిగతా 2లో



## భావితరాలకు మీరే దిక్సూచి

(మొదటి పేజీ తరువాయి)

కాలేజీలో మన మహబూబ్‌నగర్ బిడ్డలు చదువాలన్నది తన ఆశయం అని ఆయన చెప్పారు. అంతకుముందు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ విద్య ఒక్కటే శాశ్వతమైనది అని తెలిసిన వ్యక్తి మన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే అందుకే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న నిరుపేద పేద విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలనే సంకల్పం తోటి ఉచితంగా **EAPCET**లో కోచింగ్ ఇప్పించారని ఎమ్మెల్యే అందించిన ప్రోత్సాహం తో విద్యార్థులు నేడు మంచి ర్యాంకులు సాధించారని, ఇది మన మహబూబ్ నగర్ విద్యా వ్యవస్థకు ఎంతో శుభపరిణామం అని అన్నారు. ఎమ్మెల్యే కృషితో మనకు ఐఐఐటి కళాశాల కూడా రాబోతుందని కలెక్టర్ చెప్పారు. ఇలాంటి ఎమ్మెల్యే మనకు ఉండడం మన అదృష్టం అని ఆమె అన్నారు. అనంతరం విశిష్ట అతిథిగా హాజరైన పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్యే విద్యాభివృద్ధికి చేస్తున్న కృషి అభినందనీయమని, ఈ ఫలితాలు ఎమ్మెల్యే మరింత బలాన్ని ఇస్తాయని అన్నారు. విద్యార్థులు సాధించిన ర్యాంకులతో రాష్ట్రంలోని టాప్‌టెన్ ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వస్తుందని, మంచి కోర్సులు ఎంచుకొని మీరు జీవితంలో స్థిరపడాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారితో కలిసి ఎమ్మెల్యే విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి,టి పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, టి పిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కౌసర్ జహాన్, బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతా చారి, జేపిఎస్సీఈ రవికుమార్, రిషి జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకటయ్య, ప్రతిభ జూనియర్ కళాశాల డైరెక్టర్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సుందరీమణుల పిల్లలమర్రి పర్యటనకు సర్వం సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

పిల్లల మర్రిలో ఏర్పాటు చేసిన చారిత్రక కళాఖండాలు, శిల్ప కళలను తిలకించడం, దాదాపు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఉన్న మర్రి చెట్టు విశిష్టతలను సుందరీమణులకు వివరించేందుకు ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాటు పై సంబంధిత శాఖల అధికారులను దిశా నిర్దేశం చేశారు. ప్రపంచ సుందరీమణుల పిల్లల మర్రి పర్యటన అత్యంత ఆహ్లాదకరంగా సజావుగా జరిగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ ప్రపంచ సుందరి మణుల పర్యటనకు వెయ్యి మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి.రాములు డి.ఎఫ్. ఓ సత్య నారాయణ,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, అర్.డి. ఓ నవీన్,డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్,ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అంటే జనాభాలో ఒక శాతమే ప్రభుత్వ అధికారులం ఉన్నామని, ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. చిన్న జిల్లా కావడం, అందులో సీఎం జిల్లాగా ఉండటంతో అభివృద్ధి పనులు వేగవంతం చేసే అవకాశం ఉంటుందన్నారు. భూ భారతి చట్టం ఎంతో సులభ తరమైనది. రాష్ట్రంలో ఎంపిక చేసిన నాలుగు పైలెట్ మండలాలలో జిల్లాలోని మద్దూరు మండలం కూడా ఒకటి. ఈ పైలెట్ మండలంలో భూ సమస్యలకు చూపించిన పరిష్కారం అన్ని మండలాలకు వర్తిస్తుందని, ఇక్కడ నేర్చుకున్న పాఠాలే రాష్ట్రమంతా అమలు చేస్తారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పూర్తి స్థాయిలో విచారణ చేసిన తర్వాతే పరిష్కారం కానిది అని నిర్ధారించి తిరస్కరించాలని సీ ఎస్ సూచించారు. రైతుల నుంచి ఎలాంటి నిరాశ ఎదురు కావొద్దని, చట్టం ప్రకారం ఏది చేస్తారో, ఏది చేయరో రైతులకు వివరించి అవగాహన కల్పించాలన్నారు. చట్టాన్ని జాగ్రత్తగా పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని చెప్పారు. నిధుల సమస్య ఏమీ లేదని, అనర్హులను ఎంపిక చేయవద్దన్నారు. (ఐడీఓసీ) జిల్లా నూతన కలెక్టరేట్ భవన నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భూ సేకరణ ప్రక్రియ ను వేగిరం చేయాలన్నారు. వరితో పాటు జిల్లాలో తినదగిన నూనెగింజల ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ సీఎస్‌కు తెలిపారు. జిల్లాలో పదో తరగతి ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయని డీ ఇ ఓ గోవిందరాజులు తెలపగా సీఎస్ స్పందిస్తూ ఇంకా మెరుగైన ఫలితాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ఎఫ్ఎల్ఎన్‌మంచి కార్యక్రమం అని కానీ విన్నది పిల్లలకు అర్థం అవుతుందో లేదో తెలుసుకోవాలన్నారు. అవసరమైతే పిల్లల ఇంటికి వెళ్ళి వారి విద్యా నైపుణ్యాన్ని పరిశీలించాలన్నారు. చదవడానికి నేర్చుకోవాలని, నేర్చుకోవడానికి చదవాలని ఆయన వ్యాఖ్యానించారు. దిల్లీ, రాజస్తాన్ పాఠశాలలో విద్యా బోధనను పరిశీలిస్తే మనం ఏంచేయాలో తెలుస్తుందన్నారు. కడ అభివృద్ధి పనులపై శాఖల వారీగా చర్చించి వాటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఇంకా సమీక్షలో సన్న బియ్యం పథకం, రాజు యువ వికాసం, ప్రజారోగ్యం, మిషన్ భగీరథ, టి జీఈడబ్ల్యూఐడిసి, పోలీసుశాఖల ప్రగతి పనుల పురోగతికి సీ ఎస్ సలహాలు సూచనలు ఇచ్చారు. ఆయా శాఖల నివేదికలతో కూడిన వివరాలను సీఎస్‌కు పవర్ పాయింట్ ప్రజెంటెన్ ద్వారా అధికారులు వివరించారు.

# పేట కొడంగల్ ఎత్తిపోతల అనుమతులపై స్పష్టత ఇవ్వాలి

### - ఈ ప్రాంత రైతాంగానికి అన్యాయం జరిగితే ప్రాజెక్టును అడ్డుకుంటాం
### - రైతాంగానికి మార్కెట్ ధర చెల్లించాలి - మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరతో చేపట్టిన పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకానికి నీటి వనరుల శాఖ తరఫున అన్ని రకాల అనుమతులు లేవని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు గురువారము పట్టణ కేంద్రంలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జీవో నెంబరు 14 ద్వారా చేపట్టిన ఈ పథకం కి ముందుగా నీటిపారుదల శాఖ,మైనింగ్ ఫారెస్ట్ శాఖల అనుమతులను పొందాల్సి ఉండగా అలాంటి అనుమతులు లేకుండా ఈ ప్రాజెక్టును ఆధార బాధరగా చేపట్టడం సరైనది కాదని పేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా మక్తల్ నియోజకవర్గం లోని నర్వ ఆత్మకూరు అమరచింత మండలాలకు చెందిన రైతులు ఎంతోనష్టపోవడం జరుగుతుందని అన్నారు. 1.3 టీఎంసీ సామర్థ్యం గల భూత్పూర్ రిజర్వాయర్ ద్వారా 90 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి పేట– కొడంగల్ఎత్తిపోతల పథకానికి ఎలా నీళ్లను తరలించుకుపోతారో ప్రభుత్వం ఈ ప్రాంత రైతాంగానికి సమాధానం చెప్పాలని అన్నారు.ఈ ప్రాంత రైతన్నలకు నష్టం జరుగుతుంటే బిఆర్ఎస్ పార్టీ సహించదని వారికి అండగా ఉంటామని ఆయన స్పష్టం చేశారు ఎలాంటి అనుమతి లేని ఈ ప్రాజెక్టు భూసేకరణ విషయంలో పోలీసులతో బలవంతంగా సర్వే పనులను పూర్తి చేయించడం ఎంతవరకు సరైన విషయము అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు పి.శ్రీనివాసరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డిలు తమ సొంత కాంట్రాక్టర్ల ద్వారా సొమ్ము చేసుకోవడం కోసము ఎలాంటి పనులు చేయకుండానే అడ్వాన్సుగా 100 కోట్ల బిల్లులను పెట్టడం చూస్తుంటే ఈ ప్రాజెక్టుల్లో ఎంత అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చని ఆయన తెలిపారు. అదేవిధంగా ఊట్కూరు పెద్ద చెరువు నీలను నింపే విషయంలో ఆ రైతంగానికి ఇప్పటివరకు ఎలాంటి అవగాహన లేదని ఇప్పటికే చెరువు ఉరిపక్కల ఉండడం వలన వర్షాకాలంలో గ్రామంలోని ఇండ్లలో తేమవచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు గాను ఆ గ్రామస్తులకు ఉన్నటువంటి అనుమానాలను నివృత్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రాంత రైతాంగాన్ని మాయమాటలు చెప్పి ఏదో విధంగా ప్రాజెక్టు పనులను చేపట్టాలని అనుకోవడం సరైనది కాదని ఈ ప్రాంతా రైతందానికి నష్టం జరుగుతుంటే మౌనంగా ఉండడానికి బిఆర్ఎస్ పార్టీ వారి వెంబడి ఎప్పటికీ ఉంటుందని రైతుల కోసం ఏ పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని ఆయన అన్నారు.నిజంగా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి కొడంగల్ ప్రాంతానికి సంబంధించిన రైతాంగానికి సాగునీరు అందించాలని చిత్తశుద్ధి ఉంటే వేరే మార్గాలు ఎన్నో ఉన్నాయని వాటిని వదిలి చిన్న రిజర్వాయర్ అయిన బూత్పూరు రిజర్వాయర్ ద్వారా తీసుకుపోవాలనుకోవడం ఈ ప్రాంత రైతుల కడుపు మీద కట్టడం అని ఆయన అన్నారు ఈ ప్రాజెక్టు కింద భూమి కోల్పోయిన రైతంగానికి మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రతి గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని ఆయన కోరారు లేని పక్షంలో తమ పార్టీ తరఫున రైతులకు పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు ఈ విలేకరుల సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు పి నరసింహ గౌడ్, కే.రాజేష్ గౌడ్,నర్వ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి,ఊట్కూరు మాజీ జడ్పిటిసిలు అరవిందు కుమార్,అశోక్ కుమార్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే.శ్రీనివాస్ గుప్తా,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జుట్ల చిన్న హనుమంతు, మాజీ కౌన్సిలర్లు మొగిలప్ప, జగ్గలి రాములు,అన్వర్ హుస్సేన్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గార్లపల్లి నరసింహారెడ్డి, శివారెడ్డి, జూట్ల శంకర్, చందాపురం అశోక్ కుమార్ గౌడ్, గుర్లపల్లి గాల్ రెడ్డి,జుట్ల సాగర్, ఎల్లిగండ్ల బాలప్ప, అమ్రేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలకై ఈనెల 20 నుండి నిరవధిక సమ్మె : సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ డిమాండ్




**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం జిల్లా కలెక్టరేట్లో పని చేస్తున్నటువంటి వర్కర్స్ యొక్క గత ఆరు నెలల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి వేతనాలు వెంటనే ఇవ్వాలని లేదంటే ఈ నెల 20వ తారీకు నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామని లేబర్ అధికారికి అట్లాగే ఏవోకి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పాత కలెక్టరేట్ ఉన్నప్పటి నుండి ఇప్పటివరకు కొత్త కలెక్టరేట్ అయిన తర్వాత కూడా దాదాపుగా శానిటరీ సిబ్బంది సెక్యూరిటీ గార్డ్స్ గార్డెన్లో పనిచేస్తున్నటువంటి వర్కర్స్ కేవలం ఒక 15 మంది మాత్రమే పనిచేయడం జరుగుతున్నది ఇంత పెద్ద కలెక్టరేట్లో కనీసం 50 మంది ఉంటే తప్ప పని జరిగినటువంటి పరిస్థితి ఉన్నది అలాంటిది కేవలం 15 మందితోనే పని చేయించడం చాలా దారుణం అని అన్నారు కార్మికులకు కనీస వేతనాలు గాని ఈఎస్ఐ గాని పీఎఫ్ గానీ అమలు కానటువంటి పరిస్థితి ఉన్నది ఇచ్చే వేతనాలు కూడా అరకొరగా ఇస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది ఇప్పటికి కలెక్టరేట్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు ఆరు నెలలు జీతాలు ఇవ్వకపోతే కార్మికులు కార్మిక కుటుంబ ఎలా బతుకుతారని అధికారులను ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో రిజివనబేగం శ్రీదేవి నాగమ్మ.ఎల్లమ్మ అలివేల రేణేకమ్మ వసతం తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సంఘటన స్థలానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కూడా హాజరయ్యేలా చూడాలి : జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లాలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సమగ్ర చర్యలు తీసుకుంటూ అధికారులు పూర్తి నిబద్ధతతో,బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు. ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,వివిధ శాఖల అధికారులతో కలసి పాల్గొని రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. బీచుపల్లి నుంచి పుల్లూర్ జంక్షన్ వరకు ప్రమాద ప్రాంతాలను బ్లాక్ స్పాట్ గుర్తించి, వాటిపై సోమవారం నాటికి పోలీసు, జాతీయ రహదారుల అధికారులతో సంయుక్త పరిశీలన జరిపి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎర్రవల్లి నుండి గద్వాల వరకు ప్రమాద సూచిక బోర్డులు, హెచ్చరికల గుర్తులు, కల్వర్టుల మరమ్మతులు చేయాలని ఆర్ అండ్ బి శాఖను ఆదేశించారు. గద్వాల నుంచి రాయచూర్ మార్గంలో ఉన్న స్పీడ్ బ్రేకర్లు ఎత్తుగా ఉండటంతో ప్రమాదాలకు అవకాశమున్నదని, వాటిని ప్రమాణాలతో అనుగుణంగా సవరించాలని,వాహనదారులకు భద్రతతో పాటు సౌలభ్యం కలిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెక్‌పోస్టుల వద్ద రాత్రి వేళల్లో సరైన వెలుతురు,స్పష్టమైన సైన్‌బోర్డులు, బారికేడింగ్ ఉండేలా చూడాలని ఆదేశించారు. చెక్ పోస్ట్ ల వద్ద వాహనదారులకు ఇబ్బంది కలగకుండా రోడ్డు సమతలంగా ఉండేలా, పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ మంచి వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. అవసరం మేరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, నిరుపయోగంగా ఉన్న సీసీ కెమెరాలను మరమ్మతులు చేపట్టాలని అన్నారు. రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు పోలీసు అధికారులే కాకుండా సంఘటన స్థలానికి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కూడా హాజరయ్యేలా చూడాలని, దీనివల్ల ప్రమాదానికి గల కారణాలు విశ్లేషించుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా తగిన నివారణ చర్యలు తీసుకొనుటకు వీలు కలుగుతుందన్నారు. తాత్కాలిక మరమ్మతుల కొరకు అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. హైవే పక్కన, జములమ్మ రోడ్డులో ఉన్న మద్యం దుకాణాలు, ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను ఎక్సైజ్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ప్రమాదాల ప్రాంతాలలో వెంటనే అంబులెన్సులు అందుబాటులో ఉండేలా చూడాలని వైద్య ఆరోగ్య శాఖను ఆదేశించారు. పోలీస్, ఆర్ %ఒ% బీ, ఆర్ %ఒ% బి, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల వంటి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ,ప్రజల ప్రాణభద్రతకు అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించి రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.మద్యం సేవించి వాహనం నడిపే వారి పై నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని,హెల్మెట్ ధరించకపోవడం, వేగం మించడం,ఓవర్ స్పీడ్,మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ మొగలయ్య, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, పంచాయతీరాజ్ పి.ఆర్ దామోదర్ రావు, జిల్లా రవాణా అధికారి వెంకట్ రమణ రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సిద్దప్ప, జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ హిమాన్ష్ గుప్త , ఎక్సైజ్, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి డి.ఈ లు, ఎ.ఈలు, తదితరులు, పాల్గొన్నారు.

## ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీచేస్తాం : తహసిల్దార్ ఇబ్రహీం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 99 లో గల ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేస్తామని గురువారం తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మరోసారి ఎర్రకుంట ను సందర్శించడం జరుగుతుందని, ఇంకేమైనా అక్రమ నిర్మాణాలు ఉన్నాయని గుర్తిస్తే వాటి పైన కూడా నోటీసులు జారీ చేస్తామని తాహసిల్దార్ తెలిపారు, కుంటలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలలో అక్రమంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని తహసిల్దార్ ఇబ్రహీం హెచ్చరించారు.

## జిల్లెల్ల రాములకు ఘనసన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా ఇటీవల నియమితులైన జిల్లెల్ల మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు ను గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి ఉన్నత పదవులు మరెన్నో పొందాలని వారు ఆకాంక్షించారు, అనంతరం ఎంపీని, ఎమ్మెల్యేను జిల్లెల్ల రాములు శాలువతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, నాయకులు ఆనంద్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమేష్ నాయక్, మోతిలాల్ నాయక్, భూపతి రెడ్డి, దామోదర్ గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## పీయు అధ్యాపకునికి పోస్ట్ డాక్టర్ రీసెర్చ్ అవార్డ్



**మహబూబ్‌నగర్ పి యూ మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం వృక్షశాస్త్రంలో పనిచేస్తున్న డాక్టర్ పిశివకుమార్ సింగ్, కువెంపు విశ్వవిద్యాలయం, శివమొగ్గ కర్ణాటక రాష్ట్రం నుండి పోస్ట్ డాక్టర్ రీసెర్చ్ ను పూర్తి చేశారు. ఈ సందర్భంగా గురువారం పాలమూరు వీసీ ప్రొఫెసర్ జిఎన్ శ్రీనివాస్ ,డాక్టర్ సింగ్‌ను అభినందించారు. పోస్టు డాక్టర్ల రీసెర్చ్ చేయడం వల్ల విశ్వవిద్యాలయం యొక్క ఖ్యాతి భారతదేశంతో పాటు ఇతర దేశాలకు వ్యాపిస్తుందని కొనియాడారు. డాక్టర్ సింగ్ ఈపిడిఆర్‌లో నారాయణపేట జిల్లాలోని వేప చెట్లపై వచ్చే దైవ తెగులును గూర్చి మూడు సంవత్సరాలు పరిశోధన చేశారు. వేప చెట్ల డై బ్యాక్ వ్యాధి కారకాన్ని వేరుచేసి పూణేలోని పరిశోధన సంస్థకు పంపించి దాని జన్యుపరమైన పరిశోధనలు చేస్తున్నారు. ఈ పరిశోధన ఫలితంగా వేప చెట్లకు వచ్చే డై బ్యాక్ వ్యాధి కి గల కారకాన్ని దానిని నిర్మూలించే విధానాన్ని వీరు సలహా ఇచ్చారు. ప్రొఫెసర్ హెచ్ సి శ్రీశైలం గారి పర్యవేక్షణలో ఈ పిడిఆర్ ను పూర్తి చేశారు. డాక్టర్ సింగ్ ఇప్పటికే సుమారు 50 కి పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారు. తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అసోసియేట్ ఫెల్లోగా కూడా గుర్తింపు పొందారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి రమేష్ బాబు ,ప్రిన్సిపల్ డాక్టర్ డి మధుసూదన్ రెడ్డి,వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

## ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దు : ఆర్డీవో శ్రీను నాయక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులు పెట్టొద్దని కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను నాయక్ తెలిపారు. గురువారం మండల పరిధిలోని పంజుగుల, ముకురాల గ్రామాలలో తాసిల్దార్ ఇబ్రహీం తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆర్డిఓ పరిశీలించారు, అకాల వర్షాలకు దాన్యం తడిసిపోతుందని ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ఆర్డీవో శ్రీను నాయక్ సూచించారు, అనంతరం రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు, రైతులు, సెంటర్ ఇన్చార్జి పరశురాం రైతుల సమస్యలను ఆర్టీవో కు వివరించారు, ఆయన వెంట సీఈవో వెంకట్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో తరలి రావాలి

### - పిఎసి సభ్యులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** ఈనెల 18వ తేదీన అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్వహించే బహిరంగ సభకు దోమల పెంట నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు గురువారం దోమలపెంట గ్రామంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మచారం గ్రామంలో నల్లమల ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభకు జన సమీకరణ మరియు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు చేయుటకై సీనియర్ నాయకులు, యూత్ నాయకులతో కలిసి గ్రామంలో కమిటీలను వేయాలని ఆదేశించారు. అనంతరం కార్యకర్తలను మాట్లాడుతూ సీఎం బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిబిఎంట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ మరియు మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# త్వరలో తెలుగుదేశం పార్టీ తాలూకా మండల కమిటీలు ఏర్పాటు

### - పార్టీ అధికార ప్రతినిధి అడక్ కమిటీ మెంబర్ కొప్పుల రమేష్



**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు పార్లమెంట్ అధ్యక్షులు బి రాములు సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ కమిటీలను పూర్తిస్థాయిగా వేయాలని వారు ఆదేశాలు జారీ చేశారని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అడక్ కమిటీ మెంబర్ కొప్పుల రమేష్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ బిజినపల్లి తిమ్మాజిపేట తెలకపల్లి తాడూర్ మండలాల కమిటీలును వెయ్యటం జరుగుతున్నదని ఈ మండలాలలో ఎవరికైనా పార్టీలో పదవులు పొంది పార్టీ కొరకు పని చేయాలి అనుకున్న వ్యక్తులు మండల పదవుల కోరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అధికార ప్రతినిధి పార్లమెంట్ అడక్ కమిటీ మెంబర్ కొప్పుల రమేష్ ను సంప్రదించాలని తెలియజేశారు. అదే విధంగా తెలంగాణలో రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కొరకై ప్రతి కార్యకర్త కృషిచేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తేవాలని తెలియజేశారు. ఇప్పటికే గ్రామాల స్థాయి నుంచి మొదలు పెట్టుకుంటే ప్రజలు మళ్ళీ ఒక్కసారి తెలుగుదేశం పార్టీకి వారు అవకాశం ఇవ్వాలని ఎదురు చూస్తున్నారని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్లో ఎంతో అభివృద్ధి జరుగుతున్నదని ప్రజలు అది దృష్టిలో పెట్టుకొని తెలంగాణలో కూడా గతంలో చంద్రబాబు నాయుడు ఎంతో అభివృద్ధి చేశారని మళ్లీ తెలుగుదేశం పార్టీకి అవకాశం ఇస్తే ఇంకా అంతకు మించి అభివృద్ధి చేస్తారని ప్రజల యొక్క అభిప్రాయాలని అన్నారు తెలంగాణలో ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారని ప్రజలు మళ్ళీ తెలంగాణలో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు కావున రాబోయే రోజుల్లో తెలంగాణలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు రాము, మాజీ పట్టణ అధ్యక్షులు బాలకృష్ణ, సుబ్బారెడ్డి, మోహన్ ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల నమోదు పెంపుదల లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలి

### - డిఇఓ రమేష్ కుమార్, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మీరాజుల్లా ఖాన్



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని, దీనికోసం నాణ్యమైన విద్యను అందించడమే ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మీరాజుల్లా ఖాన్, నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ లు అన్నారు. జిల్లాస్థాయిలో ఉపాధ్యాయుని ఆంగ్ల మరియు ఉర్దూ ఉపాధ్యాయులకు జరుగుతున్న వృక్షంతర శిక్షణ కార్యక్రమాన్ని గురువారం బిజినపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న శిక్షణ కేంద్రాన్ని డిఇఓ రమేష్ కుమార్ తో కలిసి మహబూబ్ నగర్ జిల్లా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మీరాజుల్లా ఖాన్ సందర్శించారు. జిల్లా స్థాయి ఆర్పీల శిక్షణ తరగతుల బోధన పద్ధతులను పరిశీలించారు. అనంతరం డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. డిఇఓ రమేష్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని, పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపాధ్యాయులకు ఎవరూ ప్రత్యామ్నాయం కాదని ఉపాధ్యాయ సర్వశక్తిమంతులని కావున వారంతా ప్రభుత్వ విద్య పరిరక్షణకు తప్పనిసరిగా కృషి చేయాలని సూచించారు. శిక్షణ తరగతులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు పని చేయాలని డిఇఓ సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కురుమయ్య, జిల్లా కోఆర్డినేటర్ బరపట వెంకటయ్య, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి షర్ఫుద్దీన్, జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు, మండల విద్యాధికారి జిల్లా రిసోర్స్ పర్సన్లు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిట్యాల డబల్ బెడ్ రూంల దగ్గర సమస్యల పై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామ సమీపాన గల డబల్ బెడ్ రూమ్ ల దగ్గర గల సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఆవాజ్ సంగం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ చిట్యాల డబల్ బెడ్ రూమ్ ల దగ్గర సుమారు 27 బ్రాక్లలో648 డబల్ బెడ్రూంలు 300 కుటుంబాలు నివసిస్తున్నాయి 15 బ్లాక్ ల వరకు మాత్రమే మంచినీటి వసతి ఉన్న మిగతా మైనార్టీ బ్లాక్ లకు మంచినీటి వసతి లేక ప్రజలు అవస్థ పడుతున్నారు అదేవిధంగా డ్రైనేజీ పూర్తి చేయకుండా సీసీ రోడ్లు వేస్తున్నారు కానీ ముందుగా డ్రైనేజీ సమస్య వాటర్ పైప్లైన్ వేసిన తర్వాత సిసి రోడ్డు వేయాలి. స్ట్రీట్ లైట్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అక్కడ నివాసం ఉండే కుటుంబాలకు డంపింగ్ యార్డ్ లేక అవస్థలు పడుతున్నారు రోజు చెత్త టక్టర్ పంపాలని అదే విధంగా ప్రజలు అసౌకర్యాలకు గురి అయితే సుమారు మూడు కిలోమీటర్లు రావాల్సి వస్తుంది అక్కడ ప్రజా సౌకర్యార్థం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని అదేవిధంగా అక్కడ ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని చిన్నపిల్లల చదువుల కొరకు అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయాలని అక్కడ ఒక రేషన్ షాపు ఏర్పాటు చేయాలని స్మశాన వాటికకు స్థలం ఏర్పాటు చేయాలని కమిషనర్ గారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది దానికి వారు వారి పరిధిలో ఉండే సమస్యలు పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించినారు ఈ యొక్క కార్యక్రమంలో పట్నం సంగం నాయకులు పరమేశ్వరాచారి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పట్ల చిన్నచూపు ? : వెంకట్ రాథోడ్





**రాజాపూర్ మేజర్ న్యూస్ :** నర్సింగ్ తాండ గ్రామ పంచాయతీకి బీటీ రోడ్డు కు మోక్షం కలగలేదు. స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలైనా, తాండాకు రోడ్డుకు కాలం కలిసి రాలేదు ,గిరిజన తాండలపై ప్రజా ప్రతినిధులకు చిన్నచూపు, స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పందించి తమ గ్రామానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించాలని తాండా,గ్రామ ప్రజలు,యువకుడు వెంకట్ రాథోడ్ ఆవేదన చేస్తున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**అమరచింత, మేజర్ న్యూస్:** సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమం గురువారం అమరచింత మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో మండల పరిధిలోని 19 మంది లబ్ధిదారులకు తహసిల్దార్ రవికుమార్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల అధ్యక్షుడు కేజీ మహేందర్రెడ్డి లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, టిపిసిసి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ ల ఆదేశం సారంగా చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అయూబ్ ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, నాయకులు మహంకాల విష్ణు, తిరుమలేష్, పోసిరి గారి విష్ణు, హనుమంతు నాయక్, శ్యామ్, తౌఫిక్, వెంకటేశ్వర్ రెడ్డి, దేవరాజ్, కృష్ణ నాయక్, వెంకటయ్య, జగదీశ్వర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మహమ్మద్ పాల్గొన్నారు.

## శ్రీశ్రీ వీర ఆంజనేయ స్వామిజాతర ఉత్సవాలు

### - ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయ చారి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలో గాదిర్యాల్ గ్రామంలో ఈనెల 20.21.22. తేదీలలో శ్రీ ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు జరగనున్నాయి. 20న,గణపతి గౌరీపూజ అఖండ దీపారాధన, పార్వతి పరమేశ్వర కళ్యాణం, 21న,యోగశాల ప్రవేశం హనుమాన్ హెూమము 22న, తెల్లవారిజమున రథోత్సవం సాయంత్రం పల్లకిసేవ బొడ్రాయి బోనాలు భక్తులకు మూడు రోజులతో పాటు అన్నదాన కార్యక్రమము తరలివచ్చిన భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆంజనేయ చారి తెలిపారు.

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి : శాస్త్రవేత్త డాక్టర్ ప్రీతి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, వాటి వల్ల భూసార సమస్యలతో అనేక అనర్థాలు వస్తాయని రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రీతి అన్నారు. గురువారం మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో రైతులకు పంట సాగుపై సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె హాజరై మాట్లాడుతూ రైతులు ప్రతి ఒక్కరూ పంట మార్పిడి పద్ధతి పాటించాలన్నారు, సేంద్రియ ఎరువులతో పంట దిగుబడి అధికంగా వస్తుందని సూచించారు, నీటిని పొదుపుగా వాడి సాగు చేసుకోవాలని, కోత సమయంలో నీరు అందకపోతే పంట దిగుబడి తగ్గుతుందన్నారు, యూరియా వాడకాన్ని తగ్గించాలన్నారు, ఎరువుల దుకాణాలలో కొనుగోలు చేసిన సమయంలో వ్యాపారి నుండి తప్పక రసీదు తీసుకోవాలన్నారు, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తల సలహాలు సూచనలు రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏఈఓ పాషా, యువ శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు ఉన్నారు.

# సామాజిక మార్పే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - ఈనెల 18న సీఎం పర్యటన ను విజయవంతం చేయండి
### - నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సామాజిక మార్పే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవి అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి ఎంపీ మల్లు రవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఎమ్మెల్యే తో పాటు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులతో కలిసి ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈనెల 18న అచ్చంపేట నియోజకవర్గం మున్ననూర్ మండలంలో ఇందిరా గిరి, జల, శౌర, వికాస్ పథకం శంకుస్థాపన కార్యక్రమానికి రానున్నారని, ఈ పర్యటనను విజయవంతం చేయాలని ఎంపీ మల్లు రవి పిలుపునిచ్చారు, గిరిజనాభివృద్ధే లక్ష్యంగా 12వేల ఆరు వందల కోట్లతో ఈ పథకం ప్రారంభం చేస్తున్నట్లు ఎంపీ మల్లు రవి వెల్లడించారు, గిరిజనులకు సాగు చేసుకోవడానికి బోరు తో పాటు సోలార్ ద్వారా పంపు సెట్లు ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు, ఈ పథకంతో గిరిజనుల్లో గుణాత్మకమైన మార్పు వస్తుందన్నారు, వారి పిల్లల చదువుకోవడానికి అవకాశం వస్తుందని ఎంపీ పేర్కొన్నారు, యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు 6వేల కోట్ల రూపాయలు ప్రభుత్వము అందిస్తుందన్నారు. ఈ పథకంతో మండలానికి 5వందల మంది యువతకు లబ్ధి చేకూరుతుందని ఎంపీ పేర్కొన్నారు, సివిల్ సంబంధం లేకుండా యువ వికాసం పథకం వర్తింప చేస్తుందని, బ్యాంకులు రిజెక్ట్ చేయరాదని ఎంపీ తెలిపారు, జూన్ 2 వరకు ఈ పథకం పూర్తవుతుందన్నారు, తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ స్థాయి విద్యను అందించేందుకు ఒక్కో స్కూలుకు 80 ఎకరాల్లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందన్నారు, నాలుగో తరగతి నుండి ఇంటర్ వరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర పేద విద్యార్థులకు ఒకే దగ్గర చదువుకునే అవకాశం దొరుకుతుందన్నారు, కుల వివక్ష లేకుండా విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 7 లక్షల మంది విద్యార్థులకు 40శాతం మిస్ చార్జీలు పెంచి విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి చాటిందన్నారు, గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3వేల 5వందల ఇండ్లు మంజూరు చేసిందని కొన్నిచోట్ల ఇండ్ల నిర్మాణం జరుగుతుందన్నారు, గత ప్రభుత్వం వరి అంటే ఉరి అని రైతులను ఇబ్బందులు పెట్టిందని, ఇప్పుడు రైతులకు వరి ధాన్యానికి మద్దతు ధర తో పాటు 5వందల బోనస్ ఇస్తూ రైతుల పక్షపాతి ప్రభుత్వం అని మరోసారి రుజువు చేసిందని ఎంపీ మల్లురవి అన్నారు, ఈ ఏడాది 40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు, నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అరవై వేల ఉద్యోగాలు ఇచ్చిందని ఎంపీ స్పష్టం చేశారు, సీఎం రేవంత్ రెడ్డి సమర్థ పాలనలో 50 సంవత్సరాలు అభివృద్ధి ముందుకు సాగిందని, అది జీర్ణించుకోలేక కల్వకుంట్ల కుటుంబం విమర్శలకు దిగుతుందన్నారు, నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసిందన్నారు, బంగారు తెలంగాణ కల్వకుంట్ల కుటుంబానికి దక్కిందన్నారు, నలుగురికి నాలుగు పదవులు అనుభవించారని, తెలంగాణ అభివృద్ధిని ఆమడ దూరంలో పెట్టారన్నారు, హరీష్ రావు ను బిఆర్ఎస్ పక్కన పెట్టిన విషయం అందరికీ తెలుసని ఆయన అన్నారు, కల్వకుంట్ల కవిత కూడా కొత్త పార్టీ పెడుతుందని బిఆర్ఎస్ లో మూడు పార్టీలు అవుతాయని ఎంపీ జోష్యం చెప్పారు, బిఆర్ఎస్ లో మిగిలేది కెసిఆర్, కేటీఆర్ ఇద్దరే అని ఎంపీ పేర్కొన్నారు, తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు, ఈ సమావేశంలో నాయకులు ఆనంద్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భూపతి రెడ్డి, మోతిలాల్ నాయక్, జిల్లెల్ల రాములు, రమేష్ నాయక్, దామోదర్ గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పులిజాల చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

# నేటి నుంచి జాంద్ర ప్రీమియర్ లీగ్

### - ఈనెల 18వరకు క్రికెట్ టోర్నీ - ఓపెన్ స్థాయిలో చెస్ పోటీలు



**పాలమూరు మేజర్ న్యూస్ :** పట్టణ జాంద్ర యువజన సంఘం ఆధ్వర్యంలో నేటి (శుక్రవారం) నుంచి ఈనెల 18వ తేదీ వరకు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జాంద్ర ప్రీమియర్ లీగ్ (జేపీఎల్-3) నిర్వహిస్తున్నట్లు పట్టణ జాంద్ర యువజన సంఘం ప్రతినిధులు వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడేళ్ల నుంచి జాంద్ర ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది జేపీఎల్-3లో 21 జట్లు పాల్గొంటున్నట్లు తెలిపారు. నేడు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర జాంద్ర సంఘం అధ్యక్షులు బుగిడి అనూప్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఓపెన్ స్థాయిలో స్థానిక కుర్విని శెట్టికాలనీలోని జాంద్ర కమ్యూనిటీహాల్ లో నేటి నుంచి చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 40కి పైగా క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. జేపీఎల్ ను విజయవంతంగా నిర్వహిస్తామని అన్నారు. అనంతరం జేపీఎల్-3కు సంబంధించిన టీషర్ట్ ను ఆవిష్కరించారు. సమావేశంలో పట్టణ జాంద్ర యువజన సంఘం అధ్యక్షులు సడ్డె పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి టంకశాల మల్లేష్, కోశాధికారి పోతినెపల్లి అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు దోమ సాయికుమార్, నాగలి విశ్వకాంత్, సంయుక్త కార్యదర్శులు వన్నాడ అనిల్ కుమార్, గడిగే చంద్రశేఖర్, కనికె పవనకుమార్, బుట్ట అవినాష్, ప్రచార కార్యదర్శి, ముచ్చర్ల శ్రీశైలం కనికె శివకుమార్ పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి - ఆర్డీవో సురేష్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని నాగర్ కర్నూల్ ఆర్డీవో సురేష్ అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో వరి కొనుగోలు కేంద్రాలను తాసిల్దార్ జాకీర్ ఆలీతో తో కలిసి వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు పంట కోత అనంతరం తగిన తేమశాతం వచ్చిన తర్వాత(8-12) సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా టోకెన్ తీసుకుని, ధాన్యాన్ని ఇతర వ్యర్థాలు లేకుండా శుభ్రపరచి వరి కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకర్యాలను కల్పించాలని సూచించారు. అనంతరం వరి కొనుగోలు రికార్డులను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ జాకిర్ హాలీ, కొనుగోలు నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ కాలేజీలలో అడ్మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోండి : జిల్లా అధికారి ఉమాపతి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కార్పొరేట్ కాలేజీల్లో చేరేందుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కజ్జం ఉమాపతి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా లోని 2025మార్చిలో జరిగిన 10వ, తరగతి పబ్లిక్ పరీక్షలలో7.0/400 ఆపై జిపిఏ ఉత్తీర్ణత సాధించిన ఎస్సి,ఎస్టి,బిసి మైనారిటీ విద్యార్థినీ-విద్యార్థులు కార్పోరేట్-కళాశాలలలో ఇంటర్ మీడియట్ నందు 2025-26 సం.గాను అడ్మిషన్ పొందుటకు గాను ఈ పాస్ వెబ్సైట్ తెలంగాణ నందు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుదారులు కులం, ఆదాయం,ఆధార్ కార్డ్ మీసేవ ద్వారా పొందినది స్కూల్ బోనఫైడ్స్, పదవ తరగతి మార్కుల మెమో తదితర ములు అన్ని ఈ నెల 17నుండి 31 లోగా తమ దరఖాస్తులు ఈ పాస్ వెబ్సైట్ ద్వారా అప్ లోడ్ చేయాలని, సెలక్షన్ అయిన వారిపేర్లు జూన్ 5 నాడు ప్రకటింపబడతాయని తెలిపారు. దరఖాస్తు దారులు తమ సరైన సెల్ నెంబర్ తప్పనిసరిగా నమోదుచేయాలని జూన్ 10 నాడు సర్టిఫికెట్స్ వెరిఫ్ కేషన్ ఉంటుందని, ఎంపికైన వారికి కార్పోరేట్ విద్యతోపాటు ఎంసెట్ కోచింగ్ ఉంటుందని అన్నారు. అర్హులైన ఎస్సి,ఎస్టి,బిసి ఎం మైనారిటీ విద్యార్థినీ-విద్యార్థులు గడువులోగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# పిల్లలమర్రి సందర్శనకు
# నేడు ప్రపంచ అందగత్తెల రాక




- మిస్ వరల్డ్ కంటేస్టెంట్ల పర్యటనకు భారీ ఏర్పాట్లు
- ఏడు శతాబ్దాల చరిత్ర గలిగిన మహావృక్షం
- విశ్వవ్యాప్తం కానున్న మహబూబ్‌నగర్ ఖ్యాతి

**మ**హబూబ్‌నగర్ పేరు ప్రఖ్యాతులు విశ్వవ్యాప్తం కానున్నాయి. ఎంతో గొప్పచరిత్రను కలిగిన ఈ ప్రాంతానికి మరో అరుదైన గౌరవం దక్కనుం ది. ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన పిల్లలమర్రి భారతదేశంలోని అతి పెద్ద మహా వృక్షాలలో మూడవది. ఈ మహావృక్షం తన వేళ్ళలో మరొక అరుదైన రికార్డును ఇనుమడింప చేసుకోనున్నది. నేడు అనగా ఈనెల 16న ప్రపంచ సుందరిమణులు (మిస్ వరల్డ్ కంటేస్టెంట్లు) పాలమూరు జిల్లా కేంద్రం సమీపంలోని పిల్లల మర్రికి రానున్నారు. ఈ సందర్భంగా పాలమూరు ప్రత్యేకత, పిల్లలమర్రి ప్రాశస్త్యం పై ప్రత్యేక కథనం.

***– మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్***

***700 ఏండ్ల చరిత్ర ..*** మహబూబ్‌నగర్‌ను గతంలో రుక్మాపేట, పాలమూరు గా పిలిచేవారు. నిజాం కాలంలో 1980లో మహబూబ్ నగర్ గా పేరు మార్చారు. ప్రసిద్ధ కోహినూర్ డైమండ్ తో పాటు ప్రముఖ గోల్కొండ వజ్రాలు ఇక్కడి నుంచి వచ్చాయని చరిత్రక ఆధారాలు ఉన్నాయి. గతంలో చోళవాడి చోళుల భూమి అని కూడా పిలువబడింది. పాలమూరు నుంచి కృష్ణ, తుంగభద్ర నదులు ప్రవహిస్తాయి. అంతేకాదు సుమారు 7 శతాబ్దాల చరిత్ర కలిగి తన వేర్లు మొదలు ఎక్కడో నేటికీ గుర్తించలేని ఓ మహా వృక్షం ఈ ప్రాంత కీర్తిని మరింత పెంచుతున్నది. మహబూబ్ నగర్ పట్టణానికి సుమారు నాలుగున్నర కిలోమీటర్ల దూరంలో మూడున్నర ఎకరాలకు పైగా విస్తీర్ణంలో పిల్లలమర్రి మహావృక్షం రమనీయమైన ప్రకృతి క్షేత్రంలో ఉన్నది. ఇంతటి చారిత్రక ప్రాశస్త్యం పొందిన మర్రిచెట్టును చెదపురుగులు తొరచి వేయడంతో 2017 డిసెంబర్‌లో ఒకకొమ్మ విరిగిపడింది. దీంతో చెట్టు వద్దకు సందర్శకులను అనుమతించడం ఆపేశారు ప్రజలు చెట్టు వద్దకు వచ్చినా దాన్ని తాకకుండా ఉండేలా చుట్టూపెన్సింగ్ నిర్మించారు చెట్టును చూడాలను కునే సందర్శకుల కోసం సమీపంలో ఒకపుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించారు. దానిపై నుంచే చూసేలా ఏర్పాటులు చేసి ఆ తరువాత చెద పురుగులు లేకుండా చేసేందుకు క్లోరోఫైరీ ఫస్ ద్రావణాన్ని తొర్రల్లోకి పంపించారు. అందుకు సెలైన్ బాటిళ్లను వాడారు. చెట్ల కొమ్మలకు డ్రిల్లింగ్ చేసి ద్రావణం వెళ్లేలా ఏర్పాటు చేసి జీవం పోశారు. పిల్లలమర్రి మహావృక్షం ప్రతికూల పరిస్థితులను తట్టుకొని మళ్లీ జీవం పోసుకున్నది. ఒదిగిన చోటే ఎదిగి తిరిగి చిగురించి తన చారిత్రక ఆనవాళ్లకు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నది. భారతదేశంలోనే అతిపెద్ద మర్రి చెట్లల్లో ఇది ఒకటని తెలంగాణ అటవీ శాఖ అధికారులు గుర్తించారు. మొదట ఈ చెట్టును పీర్లమర్రిగా పిలిచేవారు. క్రమంగా పిల్లలమర్రిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. చెట్టు శాఖోప శాఖలుగా విస్తరించడంతో దీని మొదలు ఎక్కడ అనేది తెలుసుకోలేనంతగా మారింది.

***16వ శతాబ్దం నాటి శ్రీ రాజరాజేశ్వర ఆలయం...*** 16వ శతాబ్దం నాటి శ్రీ రాజరాజేశ్వర ఆలయం కృష్ణానది తీరంలోని ఈర్లదిన్నె గ్రామంలో ఉండేది. శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో ఏర్పడిన ముంపునకు గురైన నేపథ్యంలో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన ఈ ఆలయాన్ని పరిరక్షించే ఉద్దేశంతో 1983లో పిల్లల మర్రి పురావస్తు ప్రదర్శనశాల ప్రాంగణానికి తరలించి అధునాతన పునాదులపై 1983లో తిరిగి పునర్ ప్రతిష్ఠించారు. విజయనగరం వాస్తు శైలి లో నిర్మించిన ఈఆలయం 16వ శతాబ్దానికి చెందినది. అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు హయాంలో పురావస్తు శాఖ ఆధ్వర్యంలో పురావస్తు ప్రదర్శన శాఖలో జిల్లాకు చెందిన పలు గ్రామాలు పట్టణాల్లో సేకరించిన శిల్పాలు శాసనాలు రాతియుగపు పనిముట్లు హైదరాబాద్ స్టేట్ మ్యూజియం నుంచి సేకరించిన పంచలోహ విగ్రహం పిల్లల మర్రి ప్రదర్శనశాలలో ఉంచారు.





పిల్లల మర్రి లోని శిల్ప విశిష్టత చూపరులకు కనువిందు చేస్తుంది సందర్శకులకు విజ్ఞానంతో పాటు వినోదాలతో పాటు ఆధ్యాత్మిక చింతనతో కూడిన ప్రశాంతతను కూడా కల్పిస్తుంది. పిల్లల మర్రిలో ప్రదర్శించిన శిల్పాలు మహబూబ్ నగర్ జిల్లాలోని అల్వాల్ పల్లి, గొల్లతగుడి, పూడూరు, నంది వడ్డెమాన్, పానగల్, కల్వకోల్ ప్రాంతాలకు చెందినటువంటి హిందూ, బౌద్ధ, జైన మతాలకు సంబంధించిన శిల్పాలు, అలాగే అమరాబాద్ త్రవ్వకాల్లో లభించిన పాత రాతియుగం పనిముట్లు నవీన శిలాయిగపు పనిముట్లు, బృహత్ శిలాయుగపు పాత్రలు, విజయనగర కుతుబ్ షాహీల



కాలంనాటి ఆయుధాలు, విగ్రహాలు ఎన్నో ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు.

***పిల్లల మర్రిలో మరెన్నో...*** పిల్లలమర్రి శిల్ప విశిష్టత చూపరులను కనువిందు చేస్తుంది. తెలంగాణ వారసత్వ శాఖ ఆధ్వర్యంలో పిల్లల మర్రిలో జిల్లా మ్యూజియం ఏర్పాటు చేశారు. శాతవాహనుల నుంచి అసఫ్ జాహి రాజుల వరకు ముద్రించిన వెండి, సీసపు ,రాగి మరియు బంగారు నాణెములు ఇక్కడ ప్రదర్శించిన వాటిలో ప్రముఖమైనవి. పిల్లలమర్రిలో ఇంకా ఎన్నో విహారయాత్రకు వచ్చే వారి కోసం ఇక్కడ మినీ జూ పార్కు ఉంది. రకరకాల పక్షులు, నెమలులు, కుందేళ్లు, కోతులు, సరీసృపాలు వివిధ రకాలకు చెందిన చేపలఎక్వేరియం కూడా పర్యాటకులను ఆకట్టుకుం టుంది. ఇక్కడే జింకల పార్కు కూడా ఉన్నది.

***రెండు గంటల పాటు పర్యటన...*** పాలమూరు అంటేనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు చరిత్రకు నిలువెత్తు నిదర్శనం. ఇంతటి ప్రఖ్యాతలు సాధించిన ఆలయాలు పర్యాటకంగా పేరుగాంచిన ప్రాంతాలను తనివితీర పరిశీలించేందుకు ప్రపంచ సుందరిమణులు పాలమూరుకు తరలి రావడం ఇక్కడి గొప్పతనానికి నిదర్శనంగా చెప్పవచ్చు. ప్రపంచ సుందరిమణులు (మిస్ వరల్డ్ 2025 పోటీదారులు) శుక్రవారం మహబూబ్నగర్ జిల్లా పర్యటనకు వస్తున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో ఈ నెల16న సాయంత్రం ఐదు గంటలకు పిల్లలమర్రి చేరుకుంటారు. అక్కడే సుమారు రెండు గంటల పాటు చారిత్రక ఆలయాలను జిల్లా మ్యూజియంతో పాటు పిల్లలమర్రి చరిత్ర ను వాటి ప్రాశస్త్యాన్ని, తెలుసుకుంటారు. పాలమూరు వారసత్వాన్ని సాంస్కృ తిక సంపదను ప్రపంచానికి పరిచయం చేసే లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ప్రపంచ సుందరిమణులు ఇక్కడ చరిత్రను పిల్లలమర్రి ప్రాముఖ్యతను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసేందుకు ప్రభుత్వం ఈ కార్యాచరణ చేపట్టింది.

***పకడ్బందీ ఏర్పాట్లు ...*** అందాల భామల పర్యటనకు సంబంధించి మహబూబ్నగర్ జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నది. మహబూబ్ నగర్ కలెక్టర్ విజయేందిర బోయి ఎస్.పి.డి జానకి ల ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలతో పాటు అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే ఐ.జి సత్యనారాయణ, జోగులాంబ జోన్ డిఐజి ఎల్ హెచ్ చౌహన్ సహా ఇతర జిల్లా అధికారులు, అదనపు కలెక్టర్లు పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. వెయ్యి మందికి పైగా పోలీస్ అధికారులు సిబ్బందితో భద్రత ఏర్పాట్లు చేశారు. వారికి ఎక్కడ ఎలాంటి ఇబ్బంది రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వీరి పర్యటనను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నది. మిస్ వరల్డ్ పోటీల నేపథ్యంలో ప్రతి అంశం లోను తెలంగాణ ఖ్యాతి ప్రతిబింబించేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. "తెలంగాణ జరూర్ ఆనా" అనే థీమ్ తో ప్రభుత్వం అందాల భామలు, ప్రాచీన ఆలయాలు పర్యాటక ప్రాంతాల అందాలు తిలకించేలా ప్రణాళికలు రచించింది. తద్వారా పాలమూరు ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేయనున్నారు. వీటన్నింటిని తిలకించే అందాల భామలు మంత్రముక్తులు కావడం తథ్యం. ఓవైపు ప్రపంచ సుందరి మనలో పర్యటన విజయవంతం చేసేందుకు అధికారులు సకల ఏర్పాటు చేస్తుంటే మన వైపు ప్రజానీకం మాత్రం అందాల భామలను చూసేందుకు వేయి కనులతో ఎదురుచూస్తున్నారు. అందుకే "పాలమూరు జరూర్ ఆనా.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్వాగతం పలికిన జిల్లా ఉన్నతాధికారులు





**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు గురువారం నారాయణ పేట జిల్లా పర్యటనకు వెళుతూ మార్గ మధ్యం లో మహబూబ్ నగర్ జిల్లా అర్%ఆ%బి అతిథి గృహం కు చేరుకున్నారు. అర్%ఆ%బి అతిథి గృహం వద్ద జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి.జానకి ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అర్.డి. ఓ నవీన్ లు మొక్క పుష్పగుచ్ఛం లు అంద చేసి స్వాగతం పలికారు. పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. అర్%ఆ%బి అతిథి గృహం లో జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి,ఎస్.పి.డి జానకి,అదనపు కలెక్టర్ లు పిల్లల మర్రి వృక్షం ఫోటో ను అంద చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## శిథిలావస్థకు చేరుకున్న రక్షిత మంచి నీటి సరఫరా ట్యాంక్

- లింగాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రమాదకరంగా వాటర్ ట్యాంక్ - పట్టించుకోని అధికారులు







**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో ప్రజల నీటి అవసరాల కోసం సుమారు 40 ఏళ్ల క్రితం 1 లక్ష 20 వేల లీటర్ల సామర్థ్యంతో నిర్మించిన రక్షిత మంచినీటి సరఫరా ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని ఎప్పుడు కూలుతుందో తెలియని ప్రమాదకర పరిస్థితి నెలకొంది. శిథిలావస్థకు చేరుకున్న ఈ వాటర్ ట్యాంక్ గూర్చి ఎన్నిసార్లు విన్నవించిన పాలకుల నుండి కనీస స్పందన కరువైందని ప్రజలు ఆరోపిస్తున్నారు. 24 జనవరి 1986లో అప్పటి ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి పుట్టపాగ మహేంద్ర నాథ్ ప్రారంభించిన ఈ రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు లింగాల మేజర్ గ్రామపంచాయతీ ప్రజల దాహార్తి, నీటి అవసరాలను ఎక్కువ శాతం తీర్చుతూ వస్తున్నది. ప్రస్తుతం ఈ ట్యాంకులో మిషన్ భగీరథ నీటితోపాటు బోరు మోటార్ల ద్వారా కూడా నీటి సరఫరా అవుతున్నది. వాటర్ ట్యాంక్ లోపలి భాగంలో పై కప్పు ఇనుప చువ్వలు తేలీ, పెచ్చులూడి ట్యాంకు అడుగుభాగంలో పడుతున్న కూడా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ట్యాంకు నుంచి సరఫరా అవుతున్న నీరు కలుషితమై సరఫరా అవుతున్నది. అంతేకాకుండా ట్యాంక్ కింది అడుగు భాగంలో పగుళ్లు వచ్చి చుట్టుప్రక్కల పెచ్చులుడడం వల్ల ట్యాంకులో నీరు నిల్వ ఉండక లీకేజీల వల్ల బయటకు వచ్చి వృథాగా పోతున్నది. ఈ రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకు కింది భాగంలో పిల్లర్లకు ఇనుప చువ్వలు తేలడంతో ప్రమాదం పొంచి ఉంది. శిథిలావస్థకు చేరిన ఈ ట్యాంకు పట్ల సంబదిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తూ ఉండడంతో ఎప్పుడు కూడుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పిల్లర్ల ఇనుప చువ్వలు తేలడం, ట్యాంక్ పెచ్చులు ఊడిపోతూ పడిపోయేందుకు సిద్ధంగా ఉన్నా ఎందుకు తొలగించడం లేదని ఏదైనా జరగరానిది జరిగి ప్రాణ నష్టం వాటిల్లితేనే అధికార యంత్రాంగా స్పందిస్తారా అని వాటర్ ట్యాంక్ సమీప ప్రాంతంలోని కాలనీవాసులు ప్రశ్నించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని వెంటనే వాటర్ ట్యాంకును తొలగించి నూతనంగా నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి: ఎస్సై





**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామంలో గురువారం రోజు నాగసానిపల్లి ప్రైమరీ లీగ్స్ క్రికెట్ ను ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎస్సై రామకృష్ణ తాసిల్దార్ మురళి గౌడ్ మాజీ సర్పంచ్ ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్ డాక్టర్ ఆంజనేయులు, రాజు యాదవ్ వీఆర్ఏ రాములు రావడం జరిగింది. ఈ ఎన్ పి ఎల్2 కి మొదటి బహుమతి దాత మండగిరి రాజు 20000/, రెండో బహుమతి దాత సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు 15000/. షీల్డ్ దాత శ్రీహరి రాజు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఐ యువతతో మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటారని ఆయన అన్నారు. మద్యం సేవించడం,సిగరెట్లు గుట్కాలు, గంజాయి లాంటి అలవాట్ల వలన కుటుంబాలు రోడ్డున పడతాయని ఆయన యువకులతో అన్నారు. చదువులలో, క్రీడలలో యువత ప్రతిభను చూపాలని తల్లిదండ్రులకు కుటుంబానికి భారం కాకూడదని కుటుంబ సభ్యులను గర్వించేలా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆయన తెలియజేశారు. గ్రామంలో యువకులు గ్రామ అభివృద్ధికి కావలసిన కార్యక్రమాలు చేపట్టాలని ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ఉండాలని, యువత గొడవలకు ఆసక్తి చూపకూడదని వారు అన్నారు. తదనంతరం వారు క్రీడాకారులను పరిచయం చేసుకొని వారి చేతుల మీదుగా ఎన్ పి ఎల్ 2 క్రికెట్ ను ప్రారంభించారు.

## వైభావంగా యంగ్ ఇండియా ఫ్రీ సమ్మర్ క్యాంపు ముగింపు వేడుకలు



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ఈనెల 1వ తేదీన ప్రారంభమైన రైజింగ్ తెలంగాణ యంగ్ ఇండియా సమ్మర్ ఫ్రీ క్యాంపు 15 రోజులపాటు కొనసాగింది. ఈ క్యాంపు ఉద్దేశం ఏమిటి అనగా, వేసవికాలంలో విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేసుకోకుండా అదేవిధంగా ఉంచేందుకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరము ప్రత్యేకంగా కొన్ని ఎంపిక చేసిన పాఠశాలలో మాత్రమే ప్రత్యేకమైనటువంటి కార్యక్రమాల ప్రణాళికను రూపొందించి వాటి కనుగుణంగా ఏర్పాటు చేసింది దీనిలో భాగంగా ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఈ సమ్మర్ ఫ్రీ క్యాంపు ఈరోజు అనగా మే 15 తారీఖు వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి పదిన్నర గంటల వరకు వివిధ రకాలైన అంశాలలో శిక్షణ తీసుకోవడం జరిగింది. అందులో ముఖ్యంగా ఉదయం పూట యోగా మెడిటేషన్ సెల్ఫ్ డిఫెన్స్ డ్రాయింగ్ ఆటలు పాటలు డిజిటల్ లిటరసీ ఫైనాన్షియల్ లిటరసీ సైబర్ క్రైమ్స్ కంప్యూటర్ మొదలిన అంశాల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ముగింపు రోజు విద్యార్థులలో ప్రేరణ కలిగించడానికి ఫోక్ మరియు డి షోలో హీరోయిన్స్ ప్రేమలత మరియు బిట్టులను ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి వారి చేత ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ చారి, సురేష్ బాబు రామకృష్ణారెడ్డి జే వెంకటేష్ రవి కుమార్ గౌడ్ సలీం మరియు గ్రామ పెద్దలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డియం కార్యక్రమము



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణ మరియు కోస్గి పరిసర ప్రాంతాల ప్రజల కోసం నేడు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహించబడునట్లు డిపో మేనేజర్ లావణ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు కావున ఈ అవకాశమును ప్రయాణికులు సద్వినియోగం చేసుకుని ఫోన్ నెంబర్ కు 7382826293 కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు సూచనలను తెలియజేయలని కోరారు.

## యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ విజయవంతం



**మక్తల్ మేజర్ న్యూస్ :** విద్యార్థుల నైపుణ్యాలను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ఎంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ప్రభుత్వ ఆదేశానుసారం పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గత 15 రోజులుగా వివిధ కార్యక్రమాల్లో విద్యార్థులు నైపుణ్యము పోందారు. గురువారం వాళ్ళ నైపుణ్యాలకు బహుమతి ప్రధానం నిర్వహించారు. ఎం ఈ ఓ అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రోగ్రాం కు స్కూల్ డ్రెస్సులు మెమొంటోళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్జున, కృష్ణవేణి, నర్సింలు పెయింటర్, అమ్రేష్ పీఈటి, అటెండర్లు కీర లింగప్ప, నిజాముద్దీన్ పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు వెరిఫికేషన్ వేగంగా జరగాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** ఇందిరమ్మ ఇండ్లపై చర్యలు వేగవంతం చేయాలనిఅర్హులకి మాత్రమేసంక్షేమ ఫలాలను చేరవేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో రాజీవ్ యువ వికాసం పథకంకు సంబందించిన లబ్ధిదారుల డెస్క్ వెరిఫికేషన్, ఇందిరమ్మ ఇండ్ల మంజూరి ప్రక్రియ పై బ్యాంకర్స్, హౌసింగ్ అధికారులు, ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, ఎంపీడీవోలతో, అదనపు కలెక్టర్ దేవ సహాయం, తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలు అర్హులకు లబ్ధి చేకూరే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం సంబంధించి బీసీ, ఎస్సి, మైనారిటీ, ట్రైబల్,ఎస్సి కార్పొరేషన్ ఈడి అధికారులతో డెస్క్ వెరిఫికేషన్ వివరాలని అడిగి తెలుసుకున్నారు. యూనిట్ల వారీగా ఉన్న లక్ష్యంకి సంబందించి వచ్చిన దరఖాస్తు లలోఎంత మందివి డెస్క్ వెరిఫికేషన్ చెక్ చేసారు ఇంకా ఎంత మందివి చేయాలి.. డెస్క్ వెరిఫికేషన్ పూర్తి అయిన దరఖాస్తులలో ఎంత మందిని అర్హులుగా గుర్తించ్చారో వెంటనే నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు.

## సుశిక్షితులైన వైద్యులుగా తయారు కావాలి - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనదని, వైద్య విద్యను అభ్యసించే అవకాశం రావడం గర్వకారణమని అన్నారు. మహిళలు వ్యాపారాల్లో రాణిస్తే ప్రభుత్వం మరింత చేయూత నిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు అన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా గురువారం ఆయన నారాయణపేట జిల్లా పర్యటనకు వచ్చారు. ముందుగా నారాయణపేట మండలం అప్పక్ పల్లి గ్రామ సమీపంలో గల ప్రభుత్వ వైద్య కళాశాలను సందర్శించగా కళాశాల వద్ద సీ.ఎస్ రామకృష్ణారావుకు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ యోగేష్ గౌతమ్, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. తర్వాత పోలీసులు ఆయనకు గౌరవ వందనం చేశారు. అనంతరం మెడికల్ కళాశాలలో మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ విద్యార్థులతో సీఎస్ ఇంట్రాక్ట్ అవుతూ కళాశాలలో చదువు కోవడం ఎలా అనిపిస్తుందని విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాతో తనకు అవినాభావ సంబంధం ఉందని, పాలమూరు జిల్లాలో 1996 లో పని చేశానని తెలిపారు. జిల్లాలో రెండు పెద్ద నదులు కృష్ణా, తుంగభద్ర ఉన్నాయని, జిల్లాకు వెనుక బడిన జిల్లాగా పేరు ఉండేదని చెప్పారు. పాలమూరు జిల్లాలో వెనుక బడిన ప్రాంతమైన నారాయణపేట జిల్లాగా ఏర్పడిన తర్వాత ఈ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని విధాలుగా ముందున్నారన్నారు. సీఎస్ రామకృష్ణారావు కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో కళాశాల ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో కళాశాల నిర్వహణ, ఇతర వసతి సౌకర్యాల గురించి చర్చించారు. నర్సింగ్ కళాశాల, ఎంసిఎచ్ నిర్మాణాల ను త్వరగా ప్రారంభించాలని టి జి ఎం ఎస్ ఐ డి సి అధికారులను ఆదేశించారు. వాటితో పాటు సిసి రోడ్లు, పార్కింగ్, మార్చురీ, పరికరాలు, ఇతర అదనపు భవనాల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ప్రభుత్వం హెల్త్ కేర్ పై ప్రత్యేక దృష్టి పెట్టిందని, నారాయణ పేట మెడికల్ కళాశాల రాష్ట్రంలోని మిగతా కళాశాలలకు ఒక మోడల్ గా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. అంతకు ముందు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్ కిషన్ మెడికల్ కళాశాల డెమోగ్రఫీని ప్రజెంట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామచందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, టిజీ ఎం ఎస్ ఐ డి సి సీ. ఈ. దేవేందర్, ఈ ఈ రవీందర్, డీ. ఈ. కృష్ణమూర్తి, వైద్య నిపుణులు పాల్గొన్నారు.

***పెట్రోల్ పంపును పరిశీలించిన సీఎస్..*** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు మెడికల్ కళాశాల సందర్శన అనంతరం సింగారం మలుపు దారి వద్ద జిల్లా మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ పంప్ ను పరిశీలించారు. పంప్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది తో మాట్లాడారు. ఎక్కడ శిక్షణ తీసుకున్నారని, పంపులో రోజుకు ఎన్ని గంటలు పనిచేస్తారని అడిగి తెలుసుకున్నారు. పెట్రోల్ పంప్ లో ఫైర్ సేఫ్టీ ఉందా అని అడిగారు. పంప్ నిర్వహణకు అవసరమైన నిబంధనలు అన్ని పాటించాలని సూచించారు. రోజుకు ఎన్ని లీటర్ల పెట్రోల్ డీజిల్ విక్రయం జరుగుతుందని ప్రశ్నించారు. పెట్రోల్ ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారనీ, ఎన్ని రోజులకు పెట్రోల్ వాహనం వస్తుందని మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చంద్ర కళను అడగగా రోజుకు 5 వేల లీటర్ల విక్రయం జరుగుతుందని, హైదరాబాద్ నుంచి మూడు రోజులకు ఒకసారి పెట్రోల్ వాహనం వస్తుందని ఆమె సీ ఎస్ కు తెలిపారు. పంపు ద్వారా నెలకు ఎంత ఆదాయం వస్తుందో డిఆర్డిఓ మొగులప్ప సీ ఎస్ కు వివరించారు.

## నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే జాబ్ మేళా

### - జిల్లా ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ సత్యనారాయణ

**గద్వాల మేజర్ న్యూస్:** నిరుద్యోగ యువతకుజాబ్ మేళా ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఈనెల 17వ తేదీ (శనివారం) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో గల ప్రభుత్వ ఐటిఐ నందు శనివారం ఉదయం 10:00 గంటలకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, జాబ్ మేళాలో ప్రముఖ కేఎల్ గ్రూప్ వారి ఎస్.కె. సేఫ్టీ వింగ్ వారు పాల్గొని తమకు అవసరమైన అభ్యర్థులను ఎన్నుకోనున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ డిప్లమా గల బాల బాలికలు జాబ్ మేళాలో పాల్గొని తమ అర్హతల మేరకు ఉపాధి అవకాశాలు పొందవచ్చుని తెలిపారు. జాబ్ మేళాకు వచ్చే అభ్యర్థులు తప్పనిసరిగా తమ వెంట ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక ప్రతి జిరాక్స్ కాపీలను తీసుకురావాలని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9110523925బీ 8341441763 సంప్రదించాలన్నారు.

## తెలంగాణ గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలకు దరఖాస్తులు చేసుకోగలరు

**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** 2025- 26 విద్యా సంవత్సరంకుగాను తెలంగాణ గిరిజన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల బాలనగర్ మరియు కల్వకుర్తి నందు %పీజ ,దీూజ ,జజుజ% గ్రూపులలో %జదీూజు% సిలబస్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు గాను ప్రవేశం కొరకు అర్హులైన పదవ తరగతి పూర్తి చేసిన గిరిజన విద్యార్థులు బాలురు నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి 10 వ తరగతి పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయబడునని ఆసక్తి గలవారు ప్రిన్సిపల్ %బ+జువీ=వా% బాలానగర్ అండ్ కల్వకుర్తి నుండి దరఖాస్తు ఫారం ను పొందవచ్చును పూర్తి చేసిన దరఖాస్తు తోపాటు అన్ని అర్హతల ధ్రువీకరణ పత్రములను అందజేసి 24- 5- 205 సాయంత్రం 4.00 గంటల లోగ సంబంధిత ప్రిన్సిపల్ గారికి సమర్పించాలి. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 10 వ తరగతి పరీక్ష లొ పొందిన మార్కుల ఆధారంగా ఎంపిక చేయుటకు గాను 26- 5- 2025 ను ఉదయం 10 గంటలకు %బ+జువీ=వా% బాలనగర్ మహబూబ్నగర్ జిల్లా యందు కౌన్సిలింగ్ నిర్వహించబడును. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు చేరిన తర్వాత మిగిలిన సీట్లకు గాను అదే తేదీన స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించబడును. %పీజ -14,దీూజ -48,జజుజ -33,ఎశ్మీశ్రీ% -95 సీట్లు ఖాళీలు గలవు. ప్రస్తుతం మహబూబ్నగర్ రీజియన్ నందు తెలంగాణ గిరిజన రెసిడెన్షియల్ పాఠశాల బాలనగర్ కల్వకుర్తి నిర్వహించబడుతున్నది ఎంపికైన విద్యార్థులకు ఉచిత వసతి భోజనం నోటు పుస్తకాలు బెడ్స్ దుస్తులు కల్పించబడును మిగిలిన వివరాలకు ఈ ఫోన్ నెంబర్లను సంప్రదించండి 9415606618, 9855737578, 9885738387, 8520041973

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్ :** జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి . గోపాలం ఆధ్వర్యంలో, పట్టణ కేంద్రంలోని సాయి జ్యోతి ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఈ నెల 1నుండి నిర్వహిస్తున్న ఉచిత వేసవి క్రీడా శిక్షణ శిబిరంలోసైకిలింగ్ ,ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో శిక్షణ పొందుతున్న 75 మంది బాలబాలికలకు సొంత ఖర్చులతో 20వేల విలువ చేసే క్రీడా దుస్తులను బి.గోపాలం రెండో విడత 30 మంది బాల బాలికలకు గురువారం క్రీడా దుస్తులను అందజేసి ,క్రీడలలో మెరుగైన శిక్షణ పొంది రాష్ట్ర జాతీయస్థాయి క్రీడలలో రాణించాలని, క్రీడలకు పూర్తి సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. 75 మంది బాలబాలికలకు బి. గోపాలం,ఎన్ .రాఘవేందర్ ,ఎస్. రమేష్ కుమార్ ఫిట్నెస్ కొరకు వామప్ చేయిస్తున్నాడని . ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరము జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 31 వరకు కొనసాగుతుందని బి.గోపాలం తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో కోచ్ లు గా బి .గోపాలం, ఎన్. రాఘవేందర్, ఎస్.. రమేష్ కుమార్, రాష్ట్రస్థాయి క్రీడాకారులు సమత, అంజలి, మహేశ్వరి, వెంకటేష్, గౌతమ్, మోహన్, దీక్షా, అఖిల, శ్రీ వర్ష, మల్లేశ్వరి, పాల్గొన్నారు.

## రెండు చూచిరాత కేసులు నమోదు

### పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కే ప్రవీణ

**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** పియు పరిధిలో డిగ్రీ పరీక్షలు ప్రారంభం అయ్యాయి.గురువారం జరిగిన డిగ్రీ 6 గా సెమిస్టర్ ఎగ్జామ్ లో 9333 మంది గాను 8946 మంది విద్యార్థులు హాజరయ్యారని,385 మంది గైర్హాజరయ్యారని, రెండు(2) చూచిరాత కేసులు నమోదయాయని పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ప్రవీణ తెలిపారు.మధ్యాహ్నం జరిగిన 2 గా సెమిస్టర్ ఎగ్జామ్ లో 9842 మందికి గాను 9250 మంది హాజరయ్యారని, 592 మంది విద్యార్థులు గైర్హాజరయ్యాలని తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం..




**వెల్దండ. మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన గుద్దటి శంకరమ్మ గురువారం వేకువ జామున మరణించింది.విషయం తెలుసుకున్న సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్. వారి సహచరులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. గుద్దటి క్రిష్టాలు చేతుల మీదుగా వారి కుటుంబానికి ఆర్థిక సాయంగా 5000 రూపాయలను అందించి వారి కుటుంబాని ఓదార్చారు ఈ కార్యక్రమంలో దాసరి మహేష్,మారేపల్లి శ్రీను, మట్ట భరత్ గౌడ్ చిమ్ముల తిరుపతి రెడ్డి,గుద్దటి నారాయణ, గుద్దటి కృష్ణయ్య, మట్ట నాగార్జున్ ,పుట్ట శివ, తదితరులు పపాల్గొన్నారు.

## మహిళ అదృశ్యం కేసు నమోదు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మహిళ అదృశ్యమైన సంఘటన మండల పరిధిలోని హన్మసానిపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్ఐ విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం హన్మసానిపల్లి గ్రామానికి చెందిన నల్లగంటి బాలమణి భర్త పాపన్నల కూతురు స్వాతి(28)ని గత 11సంవత్సరాల క్రితం చౌడాపూర్ మండలం తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన ముగ్గని మాధవులుకు ఇచ్చి వివాహం జరిపినారు.స్వాతికి ఇద్దరు సంతానం గలరు.గత 15రోజుల క్రితం కుటుంబ విషయమై భార్యాభర్తలకు(స్వాతి,మాధవులు)గొడవ జరగగా కూతురు ఒక్కదాన్ని తల్లి బాలమణి హన్మసానిపల్లి తీసుకొచ్చింది.ఈనెల 13వ తేదీన రాత్రి స్వాతి కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేసి పడుకున్నారని,తెల్లవారుజామున లేచి చూడగా స్వాతి కనబడక పోయేసరికి బంధువులకు,తెలిసినవారిని అడిగిన ఆచూకీ లభించలేదని,తల్లి బాలమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని,దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

## ట్రాక్టర్ యజమానులకు అవగాహన సదస్సు

### - జిల్లా ఆర్టిఏ మెంబర్ పోషల్ రాజేష్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాలోని ట్రాక్టర్ యజమానులకు కమర్షియల్ ట్రాక్టర్ యజమానులకు అవగాహన కార్యక్రమాలను ప్రారంభించాలని జిల్లా ఆర్టిఏ మెంబర్ పోషాల్ రాజేష్ తెలపడం జరిగింది. జిల్లాలోని 11 మండలాల్లో మొత్తం ట్రాక్టర్లు 18084 ఉండగా ఇందులో కమర్షియల్ ట్రాక్టర్లు 3200 కమర్షియల్ ట్రైలర్లు 2739 అగ్రికల్చర్ ట్రాక్టర్లు 7980 అగ్రికల్చర్ ట్రైలర్లు 4165 ఇలా మొత్తం అగ్రికల్చర్ మరియు కమర్షియల్ ట్రాక్టర్లు 18084 ట్రాక్టర్లు ఉన్నాయి. ట్రాక్టర్ యజమానులు కొందరు అగ్రికల్చర్ ట్రాక్టర్లు కమర్షియల్ ట్రైలర్ తగిలించి వాటిని ఇష్టానుసారంగా వాడటం జరుగుతుందన్నారు అగ్రికల్చర్ సంబంధించిన ట్రాక్టర్లతో కమర్షియల్‌గా అవగాహన లోపంతో రవాణా చేయడం తో అధికారులు పర్యవేక్షించినప్పుడు వాటి యొక్క పత్రాలు సరిగ్గా ఇంజన్ ట్రాక్టర్ అటాచ్మెంట్ లేకపోవడం తో అధికారులు అధిక పెనాల్టీలు వేస్తున్నారు పెండింగ్లో ఉన్న ట్యాక్సీలు కట్టుకోకపోవడంతో 200 శాతం పెనాల్టీలు అధికంగా ట్రాక్టర్ యజమానులపై భారం పడుతుందనరు వాహనదారులు సక్రమమైన పద్ధతిలో టాక్సీలు చెల్లించుకుని ప్రభుత్వానికి సహకరించాలన్నారు.

## దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణం, రాబోయే స్థానిక ఎలక్షన్స్ తదితర అంశాలపై తేదీ 17/05/2025 శనివారం నాడు ఉదయం 10:30 గంటలకు దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడును, ఇట్టి కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. టీపీసీసీ అబ్జర్వర్లు శ్రీ. దొమ్మటి సాంబయ్య . భాస్కర్ యాదవ్, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ రెడ్డి . తదితర మండల నాయకులు పాల్గొంటానా రాని. జీకే ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొనరాజశేఖర్ తెలిపారు.

## సరస్వతి నది పుష్కరాలకు ప్రత్యేక బస్సులు - డిపో మేనేజర్ లావణ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పేట డిపో కోస్గి డిపో పరిధిలో గల పట్టణ పరిసర గ్రామాల ప్రజల కోసం సరస్వతి నది పుష్కరాలు గురువారం నుండి ఈ నెల 25 వరకు జరుగుతున్న సందర్భంగా నారాయణపేట నుండి కాలేశ్వరం వరకు ప్రత్యేక బస్సులు నడపబడుతున్నట్లు డిపో మేనేజర్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని చార్జీల వివరములు సూపర్ లగ్జరీ బస్సు నారాయణపేట నుండి కాశేశ్వరం వరకు ఒక్కరికి చార్జి 1190రూ , డీలక్స్ 1050 ఎక్స్ప్రెస్ 910 టికెట్ ధర ఉంటుందని మిగతా వివరాల కోసం 7382826109 ఫోన్ నెంబర్ కు సంప్రదించలని కోరారు.

## క్రికెట్ పోటీల్లో రాణించి పేటకు పేరు తీసుకురావాలి

### ఇంటర్ విద్యాధికారి సుదర్శన్ రావు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో నారాయణపేట జిల్లా జట్టు రాణించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఇంటర్ విద్యాధికారి సుదర్శన్ రావు అన్నారు.గురువారం నారాయణపేట మీని స్టేడియంలో అండర్ 19,23 జిల్లా జట్లను హైద్రాబాద్,మహబూబ్ నగర్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎంపిక చేశారు.ఎంపిక పోటీలో జిల్లాలోని అన్ని మండలాల నుంచి 56 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.వాటిలో నుంచి క్రికెట్ జట్ల ను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా విద్యాధికారి సుదర్శన్ రావు మాట్లాడుతు క్రీడలు క్రమశిక్షణ శారీరక, మానసిక దారుఢ్యం పెంచుతాయని అన్నారు.క్రికెట్ పోటీల్లో రాణించి నారాయణపేట కు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని జాతీయ స్థాయి కి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ ఇంఛార్జి రమణ, అభర్వర్ ముక్తార్,కోచ్ లు అజయ్ కార్తిక్,ఆంజనేయులు,చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు. - మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోయిల్ కొండా వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ను కొత్తపల్లి శివారులో ఆపడానికి ప్రయత్నం చేయగా టిప్పర్ డ్రైవర్ ఎండి షరీఫ్ ఆపకుండా ముందుకు వెళ్ళి టిప్పర్ను రోడ్డు ప్రక్కల దించి ఇసుకను అన్లోడ్ చేస్తుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకొనగా టిప్పర్ ఓనర్ ఎం డి మహబూబ్ బాషా, కొడుకు ఖాదర్ లు వెంటనే వచ్చి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముగ్గురు బూతు మాటలు తిడుతూ దాడి చేయగా టాస్క్ఫోర్స్ పోలీసులు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వగా టిప్పర్ ను వారి ముగ్గురిని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విధి నిర్వహణ లో ఉన్న పోలీస్ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించి మరియు దాడి చేసిన ముగ్గురు వ్యక్తుల పైన అక్రమ ఇసుక రవాణా మరియు పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## అదుపుతప్పి కారు బోల్తా



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి లో భాగంగా మర్రిపల్లి వద్ద చేపడుతున్న బైపాస్ నిర్మాణం పనుల కోసం రోడ్డుపై పోసిన మట్టి కుప్పను ఢీకొట్టడంతో కారు బోల్తా పడింది. వనపర్తి జిల్లాకు చెందిన సురేష్ కుటుంబం విశాఖపట్నం వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఈ ఘటన జరిగింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని ఎస్ఐ శంషుద్దీన్ పేర్కొన్నారు.

## లక్ష్మిపూర్ లో ఈ నెల 22న ఉచిత కంటి వైద్య శిభిరం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి లయన్స్ క్లబ్ మహబూబ్ నగర్ జిల్లా అందత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట మండలం లక్ష్మిపూర్ లో ఈ నెల 22న స్వర్గీయ అనంత రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి పరీక్షా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆస్పత్రి నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో కంటి చూపు బాధితులు చూపు మందగించడం దగ్గర చూపు దూరపు చూపు కంటి పొరలు తో కంటి సమస్యలతో ఇబ్బందులు పడుతున్న 50 సంవత్సరాల పైబడ్డ వారు ఈ ఉచిత కంటి పరీక్ష శిబిరంలో పాల్గొని కందూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి కంటి నిపుణులచే పరీక్షలు నిర్వహించుకుని వారి సలహా సూచనలు పాటించాలన్నారు. కంటి పొరలు ఉన్నవారికి కందూరు రామిరెడ్డి కంటి ఆసుపత్రి మహబూబ్ నగర్ తీసుకువెళ్లి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తారు. వారిని సొంత వాహనంలో తీసుకెళ్లి భోజన వసతులు కల్పించి ఆపరేషన్ అనంతరం వారి వాహనంలో గమ్యస్థానానికి లక్ష్మిపూర్ తీసుకొని వస్తారనీ తెలిపారు. ఈ అవకాశాన్ని కంటి చూపు బాధితులు సద్వినియోగం చేసుకోవాలని క్యాంప్ ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. శిబిరానికి వచ్చేవారు తప్పనిసరిగా ఓటర్ గుర్తింపు కార్డు లేదా రేషన్ కార్డ్ లేదా ఆరోగ్యశ్రీ కార్డు తీసుకొని రాగలరని సూచించారు.ఈ శిబిరము లక్ష్మిపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తారని తెలిపారు.

## చీఫ్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ నారాయణపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం సాయుధ పోలీసు బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

## మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి వ్యాఖ్యలను ఖండించిన ఐఎన్టియుసి



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** మధ్యప్రదేశ్ బిజెపి మంత్రి విజయ్ షా వ్యాఖ్యలను ఐ ఎన్ టి యు సి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ఐఎన్టియుసి భారతదేశంలో పుట్టిన ప్రతి బిడ్డ దేశం కొరకు పోరాటం చేస్తుందని, ఇలాంటి సందర్భంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ చేస్తున్న సందర్భంగా సోఫియా కుర్షిత్ ప్రాణాలు పోయినా పర్వాలేదని నా దేశాన్ని నేను కాపాడుకుంటానని నా దేశాన్ని నాశనం చేయాలని చూస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని తుది ముట్టించాలని తొమ్మిది స్థావరాలు ఉగ్రవాద స్థావరాలను మట్టికరిపించి సింధూర ఆపరేషన్ విజయవంతం చేసిన ఒక ముస్లిం మహిళ నరేంద్ర మోడీ పిలుపునివ్వడంతో విజయవంతం చేసిన ముస్లిం మహిళను బిజెపిలో ఉండే మధ్యప్రదేశ్ మంత్రి విజయ్‌షా వ్యాఖ్యలు చాలాబాధ కలిగిస్తున్నాయని తన ఆవేదన వ్యక్తం చేశారు విజయ్ షా ఇలాంటి మత పిచ్చి ఉన్మాదులను మధ్యప్రదేశ్ కోర్టు హైకోర్టు సుమోటోగా కేసు బుక్ చేసి దేశద్రోహిగా ప్రకటించి. జీవిత ఖైదీ విధించాలి బిజెపి పార్టీ దేశ ప్రజల మీద ఏమాత్రం గౌరవం ఉన్న ఇలాంటి అజ్ఞానిని ఈ మూరు?న్ని వెంటనే మంత్రి పదవి తొలగించి బిజెపి పార్టీ నుండి శాశ్వితంగా బహిష్కరణ చేయాలని చేసి నరేంద్ర మోడీ ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలని అచ్చంపేట ఐఎన్టీయూసీ డిమాండ్ చేశారు.

# విద్యార్థుల లక్ష్యం వాగ్దేవి తోనే సాధ్యం

- ఇంటర్ గ్రూప్‌లు బైపిసి, ఎంపీసీ : ఆంగ్లమాధ్యమం
- ఐఐటీ, జేఈఈ, నీట్‌లో నిష్ణాతులైన అధ్యాపకులచే బోధన
- విద్యార్థుల డాక్టర్ ఇంజనీర్ కలలను నెరవేర్చడానికి ఎల్లప్పుడూ వాగ్దేవి సిద్ధం
- కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా విద్యాబోధనే ప్రత్యేకత
- వాగ్దేవి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి




2016 - 17 సంవత్సరంలో 420 మంది విద్యార్థులతో వాగ్దేవి జూనియర్ కళాశాలను స్థాపించారు. విద్యార్థులు హైదరాబాదు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తల్లిదండ్రులకు దగ్గరగా ఉండాలని ఆలోచనతో కళాశాలను స్థాపించారు. విద్యార్థికి పాఠశాల దశ అనంతరం ఇంటర్ విద్యార్థికి అత్యంత కీలకమైంది. విద్యా వ్యాపారంగా మారిన ఈ రోజులలో కార్పొరేట్ మాయజాలం తల్లిదండ్రులు తమ పిల్లలు ఇంటర్ చదివేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అందరికీ అందుబాటులో తక్కువ ఫీజుతో నిష్ణాతులైన అధ్యాపకు బృందంతో విలువలతో కూడిన విద్యను అందిస్తూ విద్యార్థుల మరియు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడంలో వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం ఇంటర్ ఫలితాలలో మరియు ఎప్ సెటె ర్యాంకుల పరంపరతో ముందుకు సాగుతుంది.

– మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్

● 2025 ఇంటర్ ఫలితాల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో అమీనా 468 మార్కులతో రాసస్థాయి ర్యాంకు సాధించారు. అక్షయ శ్రీ 466 మార్కులు అమృత వర్షిని వైశాలి 465 మార్కులు సాధించారు .మొదటి



సంవత్సరం బైపిసి విభాగంలో సంజన 436 మార్కులతో రాష్ట్ర సైరాన్ సాధించారు. షరీఫా పాయల్ సింగ్ మరియు మదియా తరహా 435 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీ భాగంలో నవనీత గౌడ్ 992 మార్కులు బైపిసి భాగంలో రబ్ షాప్ 991 మార్కులు సపుర 989 మార్కులతో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు .కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకటరెడ్డి కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు. – రాష్ట్రస్థాయి ర్యాంకులతో వాగ్దేవి విజయ్ కేతనం– ఇంజనీరింగ్ అగ్రికల్చర్ ఫార్మసీ కోర్సులలో ప్రవేశాల కోసం ఆన్లైన్లో నిర్వహించిన వెబ్సైట్ ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర విజయకేతనం ఎగురవేశారు. 2025 ఇంజినీరింగ్ ,అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఆన్లైన్లో నిర్వహించిన నిర్వహించిన ఏప్సెట్ ఫలితాలలో వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులతో విజయకేతనం ఎగురవేశారు. సాయి దీపిక స్టేట్ 741 ర్యాంకు జ్యువెల స్టేట్ 1279 వరకు రక్ష స్టేట్ 2191 ర్యాంకు దబ్రీజ్ స్టేట్ 3483 ర్యాంకు శ్రీహరి స్టేట్ 5223 వ నూరిన్ స్టేట్ 5486 ర్యాంకు రాజేశ్వరి 5627 వ ర్యాంకు ప్రియాంక స్టేట్ 752 ర్యాంకు వైష్ణవి స్టేట్ ఏడువులకు కొందరు 22వ ర్యాంకు సీమ స్టేట్ 8353 ర్యాంకు నవనీత్ కుమార్ గౌడ్ స్టేట్ 8391 ర్యాంకు పవన్ కళ్యాణ్ 8613 ర్యాంకు అనుష్క స్టేట్ 8634 ర్యాంకు అబేధా స్టేట్ ఎనిమిదేల 684 ర్యాంకు మౌనిక స్టేట్ 8731 ర్యాంకు జ్ఞానేశ్వర్ స్టేట్ 9468 ర్యాంకు యమునా స్టేట్ 9573




ర్యాంకు సాధించారు వీటితోపాటు 15 వేల ర్యాంకులోపు 22 మంది విద్యార్థులు 20వేల లోపు ర్యాంకు 29 మంది విద్యార్థులు సాధించారు. సాధించాలన్న సంకల్పం విద్యార్థుల అయితే సాధింప చేసే సమర్థత మాది అంటూ వాగ్దేవి అధ్యాపకులు అందరూ సమిష్టి కృషితో విద్యార్థులు కలలను సహకారం చేస్తున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వారు 2025 జనవరి 22వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్ష ఫలితాల్లో విద్యార్థులు రేవంత్ రెడ్డి 97.27 పెర్సన్ టైల్, నవనీత గౌడ్ 90% సాధించారు. వీటితోపాటు నవీన్ ,అశ్విన్, రామ్ చరణ్, జునేత్, ఓంకార్, ఆర్తి, సురేష్ నాయక్, కస్తూరి, శివ, ప్రభాస్, గోవింద్ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటేజ్ సాధించారు. పేద విద్యార్థుల కలలను సాకారం చేస్తూ ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విద్యార్థుల తల్లిదండ్రుల ఆదరాభిమానాలను చూరగొంటూ జెఈఈ, మెడిసిన్, ఇంజినీరింగ్ విభాగాలలో రాష్ట్ర ర్యాంకులు సాధిస్తూ విజయకేతనం ఎగరవేస్తున్నారు. అడ్మిషన్ల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9133005511, 9133005544.



నారాయణపేట జిల్లా మక్తల్ మండలం జక్లేర్ గ్రామానికి చెందిన వెంకట్ రెడ్డి, భీమమ్మ వెంకట్రెడ్డి బాల్రెడ్డికి చెందిన నలుగురు సంతానంలో ఒకరు. వెంకట్ రెడ్డి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్నతనం నుండి చదువుపై శ్రద్ధ పెంచుకున్నాడు. హై స్కూల్ విద్య ఉట్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల చదివి 1997లో పదవ తరగతి పూర్తి చేశాడు. 1999లో మహబూబ్నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఎంపీసీ, 2002 ఏడాదిలో ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీలో కళాశాల టాపర్‌గా నిలిచి అధ్యాపకుల ప్రశంసలు అందుకున్నారు. 2002లో బిఈడి ఎంట్రన్స్ లో 662 రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు .నాగార్జున యూనివర్సిటీలో 2005లో ఎమ్మెల్సీ ఫిజిక్స్ పూర్తి చేసుకున్నారు. వెంకట్ రెడ్డి వ్యవసాయ కుటుంబ వాతావరణంలో పెరిగే ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్యల వరకు ప్రభుత్వ విద్యా సంస్థలలో చదివారు స్వయం కృషితో ఎదిగిన వారు అరుదుగా కనిపిస్తారు తను నేర్చుకున్న విజ్ఞా నాన్ని పదిమందికి పెంచడమే ఆయన ధ్యాస మారుమూల గ్రామాలు పిల్లలను చేరదీసి విద్యార్థుల ఆశయాలను చేరుకోవడంలో వెంకటరెడ్డి వారికి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## బస్టాండ్ లేక ప్రయాణికులకు ఇక్కట్లు..

### బస్సుల కోసం రోడ్డుపై నిలిచిన ప్రయాణికులు



**మాగనూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇక్కట్లు పడుతున్నారు. రోడ్డుపక్కల గల హెూటల్ దగ్గర, దుకాణాల వద్ద ,బస్సుల కోసం ఎండనక ,వాననక నిరీక్షిస్తూ బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు, బస్టాండ్ లేకపోవడంతో బస్సులు ఎక్కే , దిగే దుస్థితి నెలకొందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. మాగనూరు మండల కేంద్రం చుట్టుపక్కల అనేక గ్రామాలు ఉన్నాయని ఆయా గ్రామ ప్రజలు ప్రతిరోజు మక్తల్, మహబూబ్నగర్ నారాయణపేట, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లా కేంద్రానికి పనుల నిమిత్తం వెళుతూ వస్తూ ఉంటారని వచ్చిన ప్రయాణికులకు కూర్చోవడానికి మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నా మనీ ప్రయాణికులు, ప్రజల ఆరోపిస్తున్నారు. 167వ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బస్సులు ఆగే స్థలంలో బస్టాండును నిర్మించాలని ప్రయాణికులు స్థానిక ప్రజలు సంబంధించిన అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు.

## పేదప్రజల సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం వివిధ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయం నిధి ద్వారా 85 మందికి లబ్ధి దారులు 2కోట్ల,50లక్ష,1000 రూపాయిలు మంజూరు కావడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్ గౌడ్, వెంకటేష్, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు రామాంజనేయులు, మహేశ్వర్ రెడ్డి, సిద్దు, ఆనంద్ గౌడ్, ఆలీ, రంగస్వామి, ఆంజనేయులు గౌడ్, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి జి.వీరేష్, సెడ్రిక్, ఆంజనేయులు గౌడ్, గోవిందు, రామ కృష్ణ నాయుడు, సంతోష్, తిమ్మప్ప, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**మహబూబ్‌నగర్ జిల్లా :**
జడ్చర్ల రూరల్, హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
**గద్వాల జిల్లా :**
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ, అలంపూర్
**నారాయణపేట జిల్లా :** ఊట్కూర్
**వనపర్తి జిల్లా :** వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
**నాగర్‌కర్నూల్ జిల్లా :**
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757